KAMMA JANA SEVA SAMITHI
KJSS
FOR A BETTER FUTURE

# కమ్మజన సేవా సమితి

డోర్ నెం. 3-25-26/4, కుందుల రోడ్డు, బృందావన్ గార్డెన్స్, గుంటూరు - 522 006
ఫోన్ : 91-863-2355471, 2260666 (ఆఫీసు)
Website : www.kammajanasevasamithi.com
E-mail : kjss.office@gmail.com

తల్లిదండ్రుల ఫోటోలు

## విద్యార్థినులకు నియమ నిబంధనలు

1) 2023 - 24 విద్యాసంవత్సరం వసతి గృహంలో జులై 1వ తేది నుండి ప్రారంభించబడును.

2) ఫీజు మొత్తము 23-24 విద్యాసంవత్సరానికి ఒకేసారి చెల్లించవలసి ఉంటుంది.

3) ఈ విధముగా అయినచో

☞ **న్యూ బ్లాక్‌లో + GSTతో కలుపుకొని 10 మాసాలకు అసలు రూ. 28,000/- + GST 2170/- మొత్తము = రూ. 30,170/-**

☞ **సీనియర్ బ్లాక్, జూనియర్ బ్లాక్‌లలో +GSTతో కలుపుకొని 10 మాసాలకు అసలు రూ. 26,000/- + GST రూ. 1930/- మొత్తం = రూ. 27,930/-**

☞ **జెకెసి కాలేజి వారికి బస్సు ఫీజు కలుపుకొని 10 మాసాలకు అసలు రూ. 28,000/- + GST రూ. 2170/- మొత్తం రూ. 30,170/-.**

4) ఎవరైనా మధ్యలో వసతి గృహం ఖాళీ చేసి వెళ్ళవలసి వచ్చినచో ఒక నెల ఫీజు పరిపాలన ఖర్చుల క్రింద మినహాయించుకొని మిగతా ఫీజు తిరిగి ఇవ్వబడును.

5) చెల్లించే ఫీజులు విద్యార్థినుల విద్యా సంవత్సరం కొనసాగించుటకు మాత్రమే లెక్కించబడును. విద్యా సంవత్సరము అయిపోయిన తరువాత విద్యార్థినులు EAMCET, ICET, ECET, CRE, TOFEL, GRE, GATE మొదలగు క్లాసులకు వెళ్ళవలసి వచ్చినచో వాటికి నెలవారీ ఫీజు చెల్లించి ఉండవలెను.

6) కాలేజి వారు అవసరమని చెప్పిన యెడల విద్యార్థినులకు సెల్‌ఫోన్ అనుమతించబడును. కానీ వారి వారి కాలేజీ అవసరాలకు మాత్రమే ఫోన్ వాడవలెయును. ఫోన్ మిస్‌యూజ్ చేసినచో ఫీజు రిఫండ్ ఇవ్వకుండా వసతి గృహం ఖాళీ చేసి వెళ్ళవలెను.

7) విద్యార్థినులు తాము బయట నుండి తినుబండారాలు తీసుకొని రావలదు. తమ ఇంటి వద్ద నుండి వండిన వాటిని తెచ్చుకొనవచ్చును. అలాగే పండ్లు, రసాలు తెచ్చుకొనవచ్చును.

8) వసతి గృహంలో ఫీజు చెల్లించి మొదటి సంవత్సరం చేరే విద్యార్థులకు గుంటూరు పరిసర ప్రాంతాలలో కాలేజీ సీటు రాని పక్షంలో, అసలు వసతి గృహంలో చేరకుండా ఉన్నచో వారి ఫీజు మొత్తాన్ని జియస్‌టి మినహాయించుకొని ఇవ్వబడును.

9) విద్యార్థినులు గృహాలకు వెళ్ళేటప్పుడు వారు ఉపాధ్యక్షులు **శ్రీ మల్లెల హరేంద్రనాథ్ చౌదరి, శ్రీ వడ్లమూడి నాగేంద్రం,** పాలకవర్గ సభ్యులు **శ్రీ వడ్లమూడి శివరామక్రిష్ణ** మరియు **శ్రీ పెద్ది సాంబశివరావు**

గార్లతో ఎవరు అందుబాటులో ఉంటే వారి నుండి మాత్రమే పర్మిషన్ తీసుకొనవలెయును. వీరి నలుగురిలో ఎవరూ అందుబాటులో లేనప్పుడు మేనేజరు **చావా బోసు** నుండి మాత్రమే హోమ్ పర్మిషన్ పొందవలయును. వీరు మినహాయించి వేరెవ్వరి దగ్గరికి వెళ్ళి హోమ్ పర్మిషన్స్ అడగరాదు.

10) కోచింగ్ సెంటర్స్‌కి అనుమతులు, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో కాలేజీ పర్మిషన్స్ మొదలగు వాటికి అధ్యక్ష, కార్యదర్శులలో ఎవరు అందుబాటులో ఉంటే వారి నుండి మాత్రమే అనుమతి పొందవలయును.

11) మీ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను మీరే భద్రపరుచోవలయును. వాటిని పోగుట్టుకున్నచో పాలకవర్గానికి ఎలాంటి సంబంధం లేదు. ఫోన్లు రాత్రి 10 గంటలకు వార్డెన్స్ వద్ద డిపాజిట్ చేయవలయును.

12) కోవిడ్-19 నిబంధనలు ఎల్లవేళలా పాటించవలయును. మాస్కు ధరించడం, శానిటైజర్ వాడటం, దూరంపాటించడం చేయాలి. కొవిడ్ పూర్తిగా పోయినట్లుగా భావించరాదు.

13) మీరు దరఖాస్తులో పొందుపరచిన ఫోన్ నెంబరు నుండి మాత్రమే సంబంధిత వార్డెన్‌కు ఫోనుచేసి హోమ్ పర్మిషన్ అడగవలెను.

14) అమ్మాయిని చూడటానికి వచ్చే వారి ఫోటోలు నిబంధనల పేపరు పైభాగములో అంటించవలెను. వారు అమ్మ, నాన్న, మామయ్య, అత్తయ్య, తాత, అమ్మమ్మ ఎవరయినా ఇద్దరివి మాత్రమే అంటించవలెను. వారిని మాత్రమే హాస్టల్‌కు అనుమతించబడుదురు.

15) అమ్మాయిని చూడటానికి ఎల్లవేళలా రావలదు. శని, ఆదివారాలు (లేదా) పబ్లిక్ సెలవు ప్రకటించిన రోజున ఎప్పుడయినా రావచ్చు.

16) అమ్మాయిని వీలయినంత వరకు పైన ఫోటోలో పేర్కొన్న ఎవరయినా ఒకరు వచ్చి తీసికెళ్ళవలయును. వసతి గృహానికి కూడా తీసికొచ్చి వదలి పెట్టవలయును.

17) వసతి గృహం విద్యార్థునులు తమ స్నేహితురాళ్ళను, తల్లిదండ్రులను ఎవ్వరిని గదులలోకి తీసుకొని రాకూడదు.

18) ల్యాప్‌టాప్‌లు వాడేవారు పాలకవర్గమువారి అనుమతిపొంది కార్యాలయములో రిజిష్టర్ చేయించుకొనవలెను.

19) వివాహము అయిన వారికి వసతి గృహములో ప్రవేశము లేదు.

20) అమ్మాయి ఇంటికి వచ్చినప్పుడు వసతి గృహము నుండి తెచ్చిన పర్మిషన్ స్లిప్‌ను తనిఖీచేసి సమయానికి ఇంటికి చేరినదా లేదా పరిశీలించుకొని, వసతి గృహమునకు బయలుదేరేటప్పుడు కూడా ఆ స్లిప్‌పై సంతకముచేసి సమయము, తేది పొందుపరచవలయును.

విద్యార్థిని సంతకం

తండ్రి / తల్లి సంతకం